teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 317 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 4 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## వక్ఫ్ బోర్డుపై తెలంగాణ హైకోర్టు సీరియస్

### దివ్య ఖురాన్ స్ఫూర్తిని విస్మరించారని వాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): దివ్య ఖురాన్ స్ఫూర్తిని విస్మరించారని వక్ఫ్ బోర్డుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయింది. వక్ఫ్ బోర్డుపై గతేడాది హైకోర్టులో పలు పిటిషనలు దాఖలు కాగా వాటిపై గురువారం కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పని చేయడం లేదని, ఖురాన్ స్ఫూర్తిని మర్చిపోయారని వక్ఫ్ బోర్డుతో పాటు పిటిషనర్ తీరుపై జస్టిస్ నగేశ్ భీమపాక వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్ లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక

మిగతా 2 లో

## చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారు

### హెచ్సీయూ భూముల ఘటనపై సుప్రీం కోర్టులో విచారణ

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు**

**మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టుకు ఆదేశాలు**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): హెచ్‌సీయూ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల్లో జరుగుతున్న అన్ని పనులను తక్షణమే ఆపేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ భూములపై గురువారం ఉదయం విచారణ జరిపిన కోర్టు మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టును ఆదేశిస్తూ మధ్యాహ్నానికి వాయిదా వేసింది. మధ్యాహ్నం 3:40కి మరోసారి విచారణ ప్రారంభించిన జస్టిస్ గవాయ్ ధర్మాసనం. హైకోర్టు రిజిస్ట్రార్ ఇచ్చిన నివేదికను పరిశీలించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా సీరియస్ విషయమంటూ ఆగ్రహం వ్యక్తం

మిగతా 2 లో

## సుప్రీంకోర్టు ఆదేశాలపై హెచ్సీయూ విద్యార్థులు హర్షం

HCUలో అంబరాన్ని తాకిన సంబరాలు
సోషల్ మీడియా వేదికగా స్పందించిన బీఆర్ఎస్ నేతలు



హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): HCU సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల్లో జరుగుతున్న అన్ని పనులను (చెట్ల కొట్టి వేతను) తక్షణమే ఆపేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్

మిగతా 2 లో



## పర్యావరణ విధ్వంసం

# మానాటి

### ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలం

పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం, ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ వాడకం కూడా ఓ కారణంగా చెప్పకోవాలి. దీంతో కాలువలు, నదులు, సముద్రాలు మురికి కూపాలుగా మారాయి. హిమానీ నదాలు కరగిపోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి.



**న్యూఢిల్లీ,ఏప్రిల్3 :** దేశంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ఏటేటా నమోదవుతున్నాయి. దేశంలో భానుడు భగ్గుమంటున్నాడు. పచ్చదనానికి ప్రాధాన్యం లేకుండా పోయింది. ఏటా మే

మిగతా 2 లో



## ఢిల్లీలో ఏడాది పొడవునా నిషేధం

ప్రతీ ఒక్కరికి కాలుష్యరహిత వాతావరణ హక్కు ఉంది
వెల్లడించిన సుప్రీంకోర్టు

02



## హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు**




హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2 లో


## చార్మినార్ నుంచి ఊడిపడ్డ పెచ్చులు

### మరమ్మతులు చేసిన చోటే మళ్లీ ఘటన



హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): గతంలో మరమ్మతులు చేసిన చోటే మళ్లీ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. భాగ్యలక్ష్మి ఆలయం వైపు ఉన్న చార్మినార్ నుంచి పెచ్చులు పడటంతో పర్యాటకులు పరుగులు తీశారు. పెచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. ఘటనాస్థలికి చేరుకున్న

మిగతా 2 లో



## శ్రీరామ నవమి శోభా యాత్రకు బందోబస్త్ ఏర్పాట్లు

**అన్ని శాఖల అధికారులతో హైదరాబాద్ సీపీ సమీక్షా**

హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా సీతారామ్ బాగ్ లోని ద్రౌపది గార్డెన్‌లో అన్ని శాఖల అధికారులతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అధ్యక్షతన సమీక్షా సమావేశం

మిగతా 2 లో




## రైల్వేకు కాసులు కురిపిస్తున్న పాత వస్తువులు

స్క్రాప్ వేలం ద్వారా రూ.501 కోట్ల ఆదాయం

02




## గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలపై అప్డేట్

ఫలితాల్లో సీట్లు పొందిన విద్యార్థుల సంఖ్య 36,334
త్వరలోనే 13,130 సీట్లకు ఫలితాలు
తాజాగా విడుదలైన ప్రవేశ పరీక్ష ఫలితాలు

02

## అధికారంలోకి వచ్చాక గచ్చిబౌలి భూములు వెనక్కి తీసుకుంటాం

### ఒక్క ఇంచు స్థలం కొనుగోలు చేసినా నష్టపోతారు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కంచగచ్చిబౌలి భూములను వెనక్కి తీసుకుంటామని అక్కడ ఒక్క ఇంచు స్థలం కొనుగోలు చేసినా నష్టపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆ 400 ఎకరాల భూమిని గ్రీన్ జోన్ గా ప్రకటించి హైద్రాబాద్ లోనే బెస్ట్ ఎకో పార్క్ తయారు చేసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కానుగా

మిగతా 2 లో



## టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా వైద్య శాఖలో అటెండెన్స్

**ఇప్పటికే జిల్లాల్లో ఉద్యోగుల వివరాల సేకరణ**

**హాజరు వివరాల ఆధారంగా జీతాలు చెల్లించేలా ప్లాన్**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ సహకారంతో వైద్య ఆరోగ్య శాఖలో అటెండెన్స్ విధానాన్ని తీసుకొస్తున్నారు. ఇప్పటికే జిల్లాల్లో

మిగతా 2 లో

